



# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

మంగళవారం జనవరి 09 , 2024 | 8 పేజీలు


## అభయహస్తం దరఖాస్తుల ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆన్ లైన్‌లో నమోదు చేయాలి

### - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి




**ఆదిలాబాద్ జనవరి 08 సూర్య మేజర్ న్యూస్**

ప్రజా పాలన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అభయహస్తం దరఖాస్తుల ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి




కుమారి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అందిన దరఖాస్తుల వివరాలను ఆన్ లైన్‌లో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలు, నూతన రేషన్ కార్డులు, పెన్షన్ ల కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆన్ లైన్ లో నమోదు చేయాలని తెలిపారు.జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్ రాహుల్ రాజ్ పి.ఎస్. పాల్గొని మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఈనెల 6వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. దరఖాస్తు సంఖ్య, కులం, పుట్టిన తేదీ ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, మొబైల్ నంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా ఇతర వివరాలతో కూడిన ఆన్‌లైన్ ఫారంను ఎలాంటి తప్పులు లేకుండా దరఖాస్తుఫారములో ఉన్న ప్రకారంగానే నమోదు చేసే విధంగా టాటా ఎంట్రీ ఆపరేటర్లకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈనెల 6వ తేదీ నుండి అధికారుల పర్యవేక్షణలో అభయహస్తం దరఖాస్తుల డేటా ఎంట్రీ ప్రారంభించడం నిర్వహించడం జరుగుతుందని, ఈనెల 17వ తేదీలోగా నమోదు ప్రక్రియ పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని రైస్ మిల్లర్లకు నిర్దేశించిన సి ఎం ఆర్ లక్ష్యాలను పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఖుష్బు గుప్త, శ్యామలాదేవి, జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ సుధారాణి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన కృషి

### జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 08,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బదావత్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృతజిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్,మంచిర్యాల రాజస్వ మండల అధికారి రాములుతో కలిసి ఆర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. తరువాయి..2లో

## ప్రజాసమస్యల పరిష్కారం దిశగా ప్రజావాణి కార్యక్రమం

### జిల్లా పాలనాదికారి ఆశిష్ సాంగ్వాన్





**నిర్మల్ ప్రతినిధి,జనవరి08,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ప్రజాసమస్యల పరిష్కారం దిశగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 37 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని జిల్లా పాలనాదికారి ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 37 మంది అర్జిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ,సమస్యల పరిష్కారం కొరుతూ వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటు, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు కిషోర్ కుమార్, ఫైజాన్ అహ్మద్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు కాంగ్రెస్ నేతలు వినతి

**సిరికొండ జనవరి 08 సూర్య మేజర్ న్యూస్**



సిరికొండ మండలంలోని పొన్న గ్రామపంచాయతీ ప్రజలు మండల కేంద్రానికి చేరుకోవాలంటే దూర భారం అవుతుంది కావున పొన్న గ్రామం నుండి సుంకిడి గ్రామ వరకు రెండు గ్రామాలను కలిపే లింకు రోడ్డు నిర్మాణం చేయాలని సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఇమామ్ సోమవారం జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల చిరాకల కోరిక లింక్ రోడ్డు నిర్మాణం చేస్తే గ్రామ రైతులకు మరియు వాహన చోదకులకు ఇబ్బందులు తొలిగిపోతాయని దూర భారం కూడా తగ్గుతుందని జిల్లా కలెక్టర్కు వివరించారు.జిల్లా కలెక్టర్ స్పందిస్తూ డిఆర్డిఏ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగంఅధికారులు తక్షణమే స్పందించి రోడ్డు పనులు మొదలు పెట్టాలని ఆదేశించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, పొన్న గ్రామస్తులు సదానందం, సంజీవ్, రమేష్ పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన కృషి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వంలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తూ 10 రోజుల లోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రాష్ట్ర స్థాయిలో జిల్లాకు చెందిన సమస్యలపై దరఖాస్తులు వచ్చినట్లయితే సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించేందుకు కార్యచరణ రూపొందించుకోవాలని అధికారులకు సూచించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన బత్తిని శ్రీలత, మందపెల్లి శకుంతల తమకు గత ప్రభుత్వ హాయంలో లాటరీ ద్వారా రెండు పడక గదుల ఇల్లు కేటాయించడం జరిగిందని, ఇప్పించాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. నెన్నెల మండలం చిత్తాపూర్ గ్రామస్తులు తమ గ్రామంలో గతంలో 1986 నుండి 1993 వరకు ఐ.టి.డి.ఎ.



ఆసుపత్రి సేవలు అందించిందని, అనివార్య కారణలతో ఈ ఆసుపత్రిని సీల్ చేయడం జరిగిందని, ఇదే అదనుగా కొంత మంది ఇట్టి ప్రభుత్వ ఆస్తిని కబ్జా చేశారని, ఈ విషయమై విచారణ జరిపి ఇట్టి భూమిని అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి బానోత్ తనకు భట్వాన్పల్లి గ్రామ శివారులో భూమి ఉందని, ఇట్టి భూమి ఆన్లైన్ ధరణిలో నమోదు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, ఆమోదించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నెన్నెల మండల కేంద్రానికి చెందిన తోట మల్లేష్ తనకు తండ్రి నుండి విరాసత్ ద్వారా తనకు భూమి వచ్చిందని, ఇట్టి భూమి వివరాలను నూతన పట్టా పాస్ పుస్తకం నందు నమోదు చేసి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తీకి చెందిన కొలిపాక శ్రీనివాస్ నూతన జిల్లాల విభజన శాస్త్రీయంగా జరుగలేదని, జ్యుడిషియల్ కమిటీ ఏర్పాటు చేస్తున్న ముఖ్యమంత్రి మాటలు ఏకీభవిస్తూ బెల్లంపల్లి జిల్లాను ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని తిలక్నగర్కు చెందిన కొత్తపల్లి శ్వేత తన భర్త ప్రకాష్ డిఫెన్స్ లైన్స్ నాయక్గా పని చేస్తూ విధి నిర్వహణలో మరణించారని, తనకు ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం గుల్లకోట గ్రామస్తులు తమ దరఖాస్తులో శ్రీపాద సాగర్ ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణంలో ముంపుకు గురైన గ్రామంలో 2వ దఫాలో 3-మెన్ నివేదిక ప్రకారం నోటిపై చేసి ఇండ్ల విలువ లెక్కించిన వారికి నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. బెల్లంపల్లి పట్టణంలోని రైల్వేస్టేషన్ ఏరియాకు చెందిన పెంద్యం వనిత తమ ఇంటి ముందు డ్రైనేజీ లీక కావడం వల్ల వస్తున్న దుర్వాసనతో కుటుంబ సభ్యులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణానికి చెందిన పి.చిరంజీవ చారి తమకు బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి శివారులో పట్టా వ్యవసాయ భూమి ఉందని, ధరణి పోర్టల్లో ఇట్టి భూమిని నిషేధిత జాబితాలో నమోదు చేశారని, ఈ తప్పిదాన్ని సవరించి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం పాత కొమ్ముగూడెం గ్రామానికి చెందిన గుండ అమృతమ్మ, పుండరీకం, రాజన్న, సత్యనారాయణలు తమ దరఖాస్తులో తమకు దౌడేపల్లి గ్రామ శివారులో ఉన్న భూమికి సంబంధించి హైకోర్టులో కేసు కొనసాగుతుండగానే కొందరు అక్రమంగా తమ పేరిట పట్టా చేసుకొని పట్టా పాసు పుస్తకాలు పొందారని, ఇట్టి పుస్తకాలను రద్దు చేస్తూ తుది తీర్పు వెలువడే వరకు ఇట్టి భూమిపై ఎలాంటి లావాదేవీలు జరుగకుండా నిలుపుదల ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. లక్షెట్టిపేట మండలం ఊత్కూర్ గ్రామానికి చెందిన పెంకర్ల బుచ్చమ్మ తన రెండు కాళ్ళు పనిచేయవని, 90 శాతం వికలాంగత్వం ఉందని, తనకు ట్రైసైకిల్ (బ్యాటరీ) వాహనం మంజూరు చేసి కిరాణం దుకాణం నడుపుకొనుటకు రుణం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమిని మండలం బిట్టూర్పల్లికి చెంది యాటకారి నారాయణ తమకు వారసత్వంగా వస్తున్న భూమిని తమ పెద్దనాన్న, అతని వారసులు వారి పేరిట అక్రమంగా పట్టా చేసుకున్నారని, ఈ విషయమై విచారించి తమకు రావలసిన వాటా భూమిని ఇప్పించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన జి.రాయమల్లు తనకు తన తండ్రి నుండి వాటాగా వచ్చిన భూమికి సంబంధించి రెవెన్యూ రికార్డులలో తన అన్నదమ్ముల పేర్లు ఉన్నారని,వీటిని సవరించి తన పేరిట మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో సుమారు 70 దరఖాస్తులు అందాయని, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆకలిని తీర్చేందుకు బొజ్జన్న బువ్వ.కొత్తగూడా సర్పంచ్ ఆత్రం రాహుల్

**ఆదిలాబాద్ జనవరి 08 సూర్య మేజర్**



ఉట్నూర్ ఐటిడిఏ కార్యాలయానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చే అర్జీదారుల కోసం ప్రతి సోమవారం బొజ్జన్న బువ్వ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని కొత్తగూడా సర్పంచ్ ఆత్రం రాహుల్ పేర్కొన్నారు.సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటిడిఏ కార్యాలయం ఎదుట బొజ్జన్న అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఖానాపూర్ నియోజవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. పేదల ఆకలిని తీర్చేందుకె ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ప్రతి సోమవారం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ జిల్లా కన్వీనర్ బిరుదుల లాజర్,మాజీ సర్పంచ్ భీమన్న,మాజీ మండల అధ్యక్షులు దుటా రాజేశ్వర్,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఇక్బాల్,నాయకులు మహేందర్,మెస్రం నగేష్,అక్షయ్ పటేల్,మహిళలు బొజ్జన్న సైన్యం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలు ఇక ఆలస్యమేనా..?




**బోథ్ జనవరి 08 సూర్య మేజర్ న్యూస్**

బోథ్ నియోజకవర్గ వ్యాప్తంగా ఏ గ్రామంలో చూసిన గ్రామ పంచాయితీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయి అని ముగ్గురు నలుగురు కలిసిన సందర్భంలో గ్రామ కూడలి వద్ద హ్వోటల్ వద్ద ఇదే చర్చ జరుగుతోంది. దీనికి కారణం ప్రస్తుతం ఉన్న గ్రామ పంచాయితీ పాలక వర్గాల పరిపాలన సమయం ఈ నెల చివరి కి అయిపోతుంది. దీంతో ఈ లోపు ఎన్నికలు జరుగుతాయా లేదా అనే చర్చ గ్రామాలలో విపరీతంగా జరుగుతుంది. ఇంక దాదాపు గా ఇరవై రోజుల సమయం మాత్రమే ఉన్నది ఇప్పటి వరకు గ్రామ పంచాయితీ పాలక వర్గాల ఎన్నికల కు సంబందించిన వాటిపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కార్యాచరణ తీసుకోలేదు. దీంతో పాలక వర్గాల పరిపాలన సమయం తరువాత గ్రామాల పరిపాలన ఎవరు నిర్వహిస్తారు అని ప్రజలు ప్రభుత్వం అధికారులు,పాలన ను తీసుకొస్తుంది అని గ్రామాలలో విపరీతంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఒక వేల పార్లమెంటు ఎన్నికల తరువాత గ్రామ పంచాయితీ పాలక వర్గాల ఎన్నికలు నిర్వహిస్తే మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నదని గ్రమాలలో ప్రజలు చర్చించుకుంటున్నారు.గ్రామాలలో గ్రామ పంచాయితీ పాలక వర్గాలు లేకపోతే గ్రామ ప్రజలకు చాలా ఇబ్బంది అవుతుంది. ప్రజలకు త్రాగు నీరు, అందించడం కావచ్చు,డ్రైనేజీల శుభ్రం చేయడం, గ్రామాలలో వీది,దీపాలు వెలిగించడం ఇలాంటి వాటికి అనేక రకాలుగా ఇబ్బంది అవుతుంది ఇవి మాత్రమే కాకుండా మరిన్ని సమస్యలు ఉత్పన్నం అయి అవి మరింత జటిలం అవుతాయి. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయితీ పాలక వర్గాలకు సమయం పూర్తి అయిన తరువాత ఎన్నికలు నిర్వహించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# మిషన్ భగీరథ సమస్యలపై ఆర్డబ్ల్యూఎస్ఈఎంసికి వినతి పత్రాన్ని అందజేసిన జడ్పిటిసి

**తలమడుగు,జనవరి 08. సూర్య మేజర్**

మిషన్ భగీరథ నీళ్లు చాలా గ్రామాలలోకి రావడంలేదని త్వరలో ప్రతి గ్రామంలో మిషన్ భగీరత నీళ్లు అందించే విధంగా కృషి చేయాలని సోమవారం రోజు హైదరాబాదులో ఆర్డబ్ల్యూఎస్ ఈఎంసి కృపాకర్ రెడ్డి నీ తలమడుగు జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి తలమడుగు తాంసి బీంపూర్ మండలాల్లోని దాదాపుగా వందకు పైగా గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్లు పోచంపాడు నుండి సరిగ్గా సరఫరా లేకపోవడంతో గత నెలలో 15 రోజులు నీళ్లు అందక ప్రజలు నాన్న ఇబ్బందులు ఎదుర్కొన్నారని రానున్నది వేసవికాలం దృష్టిలో పెట్టుకొని ఇబ్బందులు లేకుండా నీళ్లు అందించాలని కోరుతూ ఈ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు.



సూర్య



# పట్టణ అభివృద్ధికి మంజూరైన నిధులను వెంటనే విడుదల చేయాలి

**-కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేత**



**ఆదిలాబాద్ జనవరి 08 సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ పట్టణ అభివృద్ధి నిమిత్తం గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన 50 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ డిమాండ్ చేశారు ఈ మేరకు సోమవారం ప్రజావాణి ఫిర్యాదుల విభాగంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజీవ్ కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణవాసుల ఇక్కట్లను దూరం చేయడం, స్థానికంగా మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం 50 కోట్ల నిధులను మంజూరు చేసిందని ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తెలిపారు. మాజీ మంత్రి జోగు రామన్న ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు అయ్యాయని సూచించారు. ప్రస్తుతం వాటిని నిలిపివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని అన్నారు. పట్టణంలోని పలు వెనుకబడ్డ ప్రాంతాల్లో, విలీనమైన వార్డుల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం నిధుల ననిలిపివేతతో ఆ పనులు ఆగిపోతాయని సూచించారు. దాని ద్వారా ప్రజలకు తీవ్ర ఇక్కట్లు ఎదురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. పట్టణ అభివృద్ధికి ఆటకం కలిగేలా వ్యవహరించడం సరికాదన్న ఆయన ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులను విడుదల చేయాలని, స్థానిక ఎమ్మెల్యే సైతం ఈ విషయమై దృష్టి సారించాలని కోరారు. లేనిపక్షంలో కౌన్సిల్ సభ్యులతో కలిసి ధర్నాలు చేపడతామని స్పష్టం చేశారు. అవసరమైతే న్యాయస్థానాన్ని సైతం ఆశ్రయించి నిధులు విడుదల అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. కౌన్సిలర్ ఆవుల వెంకన్న, ఇమ్రాన్. మిషు . భూమన్న, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ అయోధ్య శ్రీ రాముల వారి అక్షింతల పంపిణీ కార్యక్రమం

**నేరడిగొండ జనవరి 08 సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని గుత్పాల గ్రామంలో ఇంటింటికీ అయోధ్య శ్రీ రాముల వారి అక్షింతల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మొదట గ్రామ హనుమాన్ ఆలయం నుండి మహిళలు మంగళ హారతులతో శోభాయాత్ర నిర్వహించారు. జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,గ్రామ పెద్దలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ ఆర్ ప్రైమ్ పాఠశాల అనుమతులను రద్దు చేయండి

**-ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు,ఆరేల్లి మల్లేష్ మాదిగ డిమాండ్**

**-డిఈఓ,కు వినతిపత్రం అందజేత**

**ఆదిలాబాద్ జనవరి 08 సూర్య మేజర్ న్యూస్**



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మావల మండల పరిధిలో ఉన్న ఎస్ఆర్ ప్రైమ్ స్కూలు ఎస్ ఆర్ ప్రైమ్ స్కూలు అనుమతులను రద్దు చేయాలని, డిమాండ్ చేస్తూ సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డిఇఓ ప్రణిత కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరేల్లి మల్లేష్ మాదిగ మాట్లాడుతూ.ప్రిన్సిపాల్ రామ్మోహన్ రావు గత ఐదు ఆరు నెలల నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల పట్ల అసభ్యంగా లైంగికంగా వేధిస్తూ.వ్యవహరిస్తూ పదవ తరగతి చదువుతున్న దళిత సామాజిక వర్గానికి చెందిన అమ్మాయిని తాను ఇష్టం వచ్చినట్లుగా లైంగిక వేధించడం పట్ల తాను మానసికంగా వేదనకు గురై తల్లిదండ్రులతో కలిసి పోలీస్ స్టేషన్లో ఆదివారం ఫిర్యాదు చేసిందని సూచించారు. ఇదే సందర్భంగా అక్కడ చాలామంది అమ్మాయిలను వేధిస్తున్నట్లు ఫిర్యాదులు అందడం జరిగిందన్నారు. ఈ పరిస్థితులు గత ఐదు నెలల నుండి కొనసాగుతున్న స్కూలు యజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఇబ్బందులకు గురి చేసిన సంఘటన చోటుచేసుకుందని అన్నారు.ప్రైమ్ పాఠశాల అనుమతులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి పాఠశాల అనుమతులు, రద్దు చేసేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మాదిగ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి(ఎంఎస్ ఎఫ్ ) బైరపోగు శివకుమార్ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రీకాంత్ మాదిగ ఉన్నారు.

# అప్పులను తీర్చుకోవడానికి,ఎడ్ల జతలను అమ్ముకుంటున్నా రైతులు

**బోథ్ జనవరి 08 సూర్య మేజర్ న్యూస్**

గత ఖరీఫ్లో తమపంట చేనులలో పత్తి, సోయాబిన్,, మినుము, పెసర, జొన్న, తదితర పంటలకు బ్యాంకు రుణాలు సకాలములో అందక, ప్రయివేటు వ్యాపారస్తుల నుండి అప్పులను తీసుకొని ప్రకృతి సహకరించక పోవడముతో అప్పులు ఎలా తేర్చాలో తెలియక తమకు వ్యవసాయనికి ఉపయోగపడే ఎడ్ల జతలను తాము కష్టించి పండించిన పంటలు సరిగ్గా పండకపోవడంతో, ప్రకృతి సహకరించక పోవడంతో తాము ఎళ్ళవేలల మా కంటిముందర ఉండే ఎడ్ల జతలను అమ్ముకోవలిసిన పరిస్థితి దాపూరించింది. మరొక పక్క అప్పులు తీర్చడానికి, మా కుటుంబ ఇంటిఅవసరాల కోసం కన్నీటి వేదనతో అమ్ముకుంటున్నరని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న సోమవారం ఇచ్చోడ మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. మరొక పక్క రాష్ట్ర ప్రభుత్వం నుండి పంట రుణ మాఫీ జరుగక పోవడముతో, రైతు బందు సకాలములో అందక పోవడం మూలంగా ఎడ్ల జతలను అమ్ముకుంటున్నమని రైతుల ద్వారా తెలుసుకోవడం జరిగిందన్నారు. తాము పండించిన పత్తి, సోయాబిన్ పంటలకి సరిగ్గా మద్దతుధర లేకపోవడముతో, మాపై రాష్ట్ర ప్రభుత్వం కనికరించి,పంట రుణమాఫీ, రైతుబందు నిధులను వెంటనే విడుదల చేసి మాకు కొంతవరకైనా అప్పులనుండి ఉపశమనం కావలిసిన పరిస్థితి ఉంటుందని రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి కోరుతున్న సందర్బం కనిపిస్తుందని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిధులను వెంటనే విడుదల చేసి మాకు ఆర్థిక భరోసా కల్పించే విదంగా ప్రయత్నం చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఆయన వెంట రైతులు బాబు, రోహిదాస్, ఆర్, శివాలాల్, పి. శుభాష్, తదితరులు ఉన్నారు.



# క్రీడల్లో రాణించిన విద్యార్థులకు అభినందనలు

**బజార్ హత్నూర్ జనవరి 8 సూర్య మేజర్ న్యూస్**

బజార్ హత్నూర్ శ్రీ సరస్వతీ శిశుమందిర్ ప్రాథమిక పాఠశాల బజార్ హత్నూర్ విద్యార్థులు విభాగ్ స్థాయి ఖేల్ కూద్ పోటీ లలో



పాల్గొని ఖోఖో శిశు వర్గ విభాగంలో ప్రథమ స్థానం పొం దిన విద్యార్థులు కొంగర్ల రిశ్వం త్, లాంగ్ జంప్ లో ప్రథమ స్థానం, 200 మీ,, రన్నింగ్ లో ద్వితీయ స్థానం, పద్వాల్ యు వరాజ్, హైజంప్ లో ప్రథమ స్థానం, క్యాతం అక్షిత,200 మీటర్ ల రన్నింగ్ లో ప్రథమ స్థానం,రిషివంత్, రితిక్ , యశ్వంత్, అర్షవర్ధన్, వినయ్,రిషితేజ్,రాజు, ప్రణీత్ కృష్ణ, లు ప్రథమ స్థానం పొందారు. విజేతలను.శిశుమందిర్ ప్రబంధ కారిణి అధ్యక్షులు, ముత్యపు వార్ నాగనాథ్, కార్యదర్శి రాజన్న, కోశాధికారి, జాం సింగ్,ప్రధానాచార్యులు పొర్నివెంకట రమణ,డి .రమణ,సంపత్, ఆచార్య బృందం, విద్యార్థుల ను అభినందించారు.

# హత్య కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

**పెంబి జనవరి 8, సుర్య మేజర్ న్యూస్:**

పెంబి పోలీస్ స్టేషన్ పరిధిలో 2018 సంవత్సరం లో పస్పుల గ్రామానికి చెందిన చీకటి చిన్న గంగారాం అను వ్యక్తిని అదే గ్రామానికి చెందిన టెకం తుకారాం గొడ్డలి తో దాడి చేసి చంపిన కేసులో హంతకుడికి జిల్లా న్యాయమూర్తి ట్రయల్ నిర్వహించిన తర్వాత సోమవారం నేరస్తునికి జీవిత ఖైది శిక్ష తో పాటు 2000/- రూపాయలు జరిమానా విధించిన్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రజా పాలన దరఖాస్తుల వివరాలను పూర్తి స్థాయిలో ఆన్ లైన్ లో నమోదు చేయాలి

## -రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 8 జనవరి సూర్య మేజర్ న్యూస్**




డిసెంబర్ 28, 2023 నుండి ఈనెల ఆరవ తేదీ వరకు నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజల నుండి అందిన దరఖాస్తుల పూర్తి వివరాలను ఎలాంటి పొరపాట్లకు కావు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అందిన దరఖాస్తుల వివరాలను ఆన్ లైన్ లో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలు, నూతన రేషన్ కార్డులు, పెన్షన్ ల కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆన్ లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఈనెల 6వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ఈనెల 6వ తేదీ నుండి దరఖాస్తుల వివరాలను డాటా ఎంట్రీ ఆపరేటర్ల సమన్వయంతో ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని, ఈనెల 17వ తేదీలోగా నమోదు ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



ఈ క్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారుల పర్యవేక్షణలో వివరాలు నమోదు చేసే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వార్డుల వారిగా దరఖాస్తు సంఖ్య, కులం, పుట్టిన తేదీ ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, మొబైల్ నంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా ఇతర వివరాలతో కూడిన ఆన్‌లైన్ ఫారంను ఎలాంటి తప్పులు లేకుండా దరఖాస్తుఫారంలో ఉన్న ప్రకారంగానే నమోదు చేసే విధంగా టాటా ఎంట్రీ ఆపరేటర్లకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు నిర్దేశించిన సి ఎం ఆర్ లక్ష్యాలను పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం.ఆర్. ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 08,సూర్య మేజర్ న్యూస్ :** వరిధాన్యం సి.ఎం.ఆర్. ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్.చౌహాన్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మిల్లులకు చేరుకొని మర పట్టించిన ధాన్యాన్ని సి.ఎం.ఆర్. డెలివరీస్ క్రింద భారత ఆహార సంస్థకు ఇవ్వవలసిన ధాన్యాన్ని సకాలంలో అందించాలని తెలిపారు. జిల్లాల వారిగా మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా తప్పనిసరిగా మిల్లింగ్ చేసి సకాలంలో పంపించాలని, సి.ఎం.ఆర్. ప్రక్రియలో రీసైక్లింగ్ బియ్యం రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అందిన దరఖాస్తుల వివరాలను ఆన్లైన్లో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలు, నూతన రేషన్ కార్డులు, పెన్షన్ ల కొరకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. రేషన్కార్డు దరఖాస్తుకు సంబంధించి వివరాలు నమోదు చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, కుటుంబం పెద్దది అయినప్పుడు వారి నుండి 2 / 3 దరఖాస్తులు వచ్చినట్లయితే తప్పనిసరిగా పరిశీలించి సరైన వివరాలు కలిగిన దరఖాస్తులు పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో డిసెంబర్ 28, 2023 నుండి ఈ నెల 6వ తేదీ వరకు అందిన అన్ని దరఖాస్తులను పరిశీలించి ఈ నెల 17వ తేదీ లోగా ఆన్లైన్లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని, నమోదు సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా దరఖాస్తుల్లో పొందుపరిచిన సమాచారాన్ని నమోదు చేయాలని తెలిపారు. ప్రజాపాలన మొదటి విడత కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు అధికార యంత్రాంగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారని, ఇదే స్ఫూర్తితో ఆన్లైన్లో దరఖాస్తుల వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా స్పష్టంగా నమోదు చేసి నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో 2021-22 సంవత్సరానికి గాను వానాకాలంలో 1 లక్షా 37 వేల 180 మెట్రిక్ టన్నుల ధాన్యం రైస్ మిల్లులకు రాగా 97 శాతం సి.ఎం. ఆర్. పూర్తి చేసి 3 వేల 28 మెట్రిక్ టన్నులు సి.ఎం.ఆర్. చేయవలసి ఉందని, యాసంగిలో 77 వేల 764 మెట్రిక్ టన్నుల ధాన్యం రాగా 71 శాతం సి.ఎం.ఆర్. పూర్తి కాగా 15 వేల 209 మెట్రిక్ టన్నుల ధాన్యం సి.ఎం. ఆర్. చేయవలసి ఉందని తెలిపారు. 2022-23 సంవత్సరానికి గాను వానాకాలంలో 1 లక్షా 19 వేల 177 మెట్రిక్ టన్నుల ధాన్యం రాగా 31 శాతం సి.ఎం. ఆర్. పూర్తి కాగా 55 వేల 227 మెట్రిక్ టన్నులు, యాసంగిలో 82 వేల 859 మెట్రిక్ టన్నుల ధాన్యం రాగా 14 శాతం సి.ఎం.ఆర్. పూర్తి చేసి 47 వేల 189 మెట్రిక్ టన్నులు చేయవలసి ఉందని తెలిపారు. నిర్దేశిత లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు మిల్లర్ల సమన్వయంతో కృషి చేస్తున్నామని, రోజు వారి లక్ష్యాలను పూర్తి చేస్తూ ఈ నెల 31వ తేదీ లోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో 5 గ్యారంటీల పథకాల కొరకు ప్రజలు అందించిన దరఖాస్తుల వివరాలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆన్లైన్లో నమోదుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ నెల 17వ తేదీలోగా దరఖాస్తుల వివరాల నమోదు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ క్రమంలో నమోదు విధానంపై తహశీల్దార్లు, మున్సిపల్ వార్డు అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. దరఖాస్తు ఫారములను, జతపరిచిన నకలు ప్రతులను పరీక్షించి, దరఖాస్తుల్లో పొందుపరిచిన ప్రతి సమాచారాన్ని ఆన్లైన్లో నమోదు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజిద్,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో అధికారి దుర్మరణం

**ఆదిలాబాద్ జనవరి 08 సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లా సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ అధికారి దుర్మరణం చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన మృతుడు అఖిలేష్ (29) సాంఘిక సంక్షేమ శాఖ, లో సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ఏఈగా విధులు నిర్వర్తిస్తున్నారు.విధులు ముగించుకొని,తిరిగి వస్తున్న క్రమంలో బట్టిసావర్గం శివారులోని దుబ్బగూడ సమీపంలో స్కూటీపై వస్తున్న అఖిలేష్ ను రాంగ్ రూట్లో వస్తున్న కంటైనర్ ఢీ కొట్టింది. దాంతో తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మరణ వార్త విన్న తోటి ఉద్యోగులు సంతాపం ప్రకటించారు.



సూర్య

మంగళవారం, 09 జనవరి 2024

# గురుకులాలలో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోండి

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల,జనవరి 08,సూర్య మేజర్ న్యూస్ :**

2024-25 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలోని గురుకులాలలో 5వ తరగతిలో ప్రవేశం కొరకు అర్హత గల విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వి.టి.జి. సెట్-2024 గోడప్రతులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల ధికారి రాములు, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ-ఆదిలాబాద్ రీజియన్ సమన్వయకర్త కొప్పుల స్వరూపరాణితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి., బి.సి., జనరల్ గురుకులాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశం కొరకు ఫిబ్రవరి 11వ తేదీన పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఎంపికైన విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం, వసతి, యూనిఫాం, పుస్తకాలు, కాస్మోటిక్ చార్జీలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 20వ తేదీ లోగా http://tgcet.cgg.gov.in, http://tswreis.ac.in, http://mjptbcwreis.telangana.gov.in, http://tgtwgurukulam.telangana.gov.in 35 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ మంచిర్యాల జిల్లా సమన్వయకర్త రామాల బాలభాస్కర్, ప్రిన్సిపల్స్ బి.రమేష్, కె. మోహన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం- నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**శ్రీరాంపూర్, జనవరి 8, సూర్య మేజర్ న్యూస్:**



నూతన సంవత్సరం పురస్కరించుకొని సింగరేణి ఎస్సీఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ జీ ఎం బి సంజీవ్ రెడ్డి చేతుల మీదగా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం లైజన్ ఆఫీసర్ కిరణ్ కుమార్,లా ఆఫీసర్ మాదసి మల్లేష్, చీఫ్ అడ్వైజర్ చిరంజీవులు, శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ దేగల ప్రవీణ్, ఏరియా సెక్రటరీ అందే వెంకటేష్ ట్రెజరర్ గోదారి మురళి, జాయింట్ సెక్రటరీ శెట్టి శంకరయ్య,మెడ పెద్దయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుక్క శ్రీనివాస్, అడ్వైజర్ గున్నిగంటి నర్సింగరావు,ఎస్ ఆర్ పి 1 పిట్ సెక్రటరీ కమల్ కుమార్ మరియు అన్ని గనులు పిట్ సెక్రటరీ లు, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ లు పాల్గొన్నారు.

## శోభాయమానంగ అయోధ్య అక్షింతల శోభాయాత్ర

**కడెం,జనవరి 08 సూర్య మేజర్ న్యూస్**



కడెం మండలంలోని మాసాయిపేట గ్రామంలో అయోధ్య అక్షింతల శోభాయాత్ర వైభవంగా జరిపారు. గ్రామ చివారు నుంచి సీతారాముల అక్షింతలను భక్తులు శ్రీ రామ నామస్మరణంతో విధుల గుండా మంగళ హారతి తొ ఘన స్వాగతం పలికారు. హనుమను మందిరం వరకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం



అక్షింతలను హనుమను మందిరం వద్ద గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాము బుర్ర లింగ గౌడ్ ,బుర్ర గంగన్న, రత్నాల పోషన్న, బుర్ర పోష గౌడ్, గొట్టం సత్తన్న , బుర్ర నరేష్ గౌడ్ , సాయి కుమార్ గౌడ్ ,గొట్టం తిరుపతి , బుర్ర రాజ్ కుమార్ ,తోట్లా మల్లికార్జున్, మద్దెల ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులో పొందుపరిచిన సమాచారాన్ని ఆన్లైన్లో నమోదు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్

**మంచిర్యాల,జనవరి 08,సూర్య మేజర్ న్యూస్ :**



ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 5 గ్యారంటీల పథకాల కొరకు ప్రజలు అందించిన దరఖాస్తుఫారములలో పొందుపరిచిన సమాచారాన్ని ఎలాంటి తప్పులు లేకుండా ఆన్లైన్లో నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో కొనసాగుతున్న ఆన్లైన్లో వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో డిసెంబర్ 28, 2023 నుండి ఈ నెల 6వ తేదీ వరకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ఈ నెల 6 నుండి 17వ తేదీలోగా స్వీకరించిన దరఖాస్తుల వివరాలను పూర్తి స్థాయిలో ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు నమోదు విధానంపై తహశిల్దార్లు, మున్సిపల్ వార్డు అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆన్లైన్లో నమోదు చేసే సమయంలో వార్డుల వారిగా దరఖాస్తు సంఖ్య నమోదు చేసిన అనంతరం కులం, పుట్టిన తేదీ ఆధార్కార్డు, రేషన్కార్డు, మొబైల్ నంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా ఇతర వివరాలతో కూడిన ఆన్లైన్ ఫారంను ఎలాంటి తప్పులు లేకుండా దరఖాస్తుఫారములో ఉన్న ప్రకారంగానే నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. డాటా ఎంట్రీ చేసే సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఒక్కరు నిబద్ధతతో పని చేసి ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి.కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆదిలాబాద్ ,జనవరి 08 సూర్య మేజర్ న్యూస్**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి



కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆయన దరఖాస్తులను స్వీకరించారు.ధరణి, ఆసరా, రెండు పడక గదుల ఇండ్లు,తదితర సమస్యలపై వచ్చిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కరానికి చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం నిర్వహించేప్రజావాణికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం శాఖల వారిగా సమీకిస్తూ, విద్యా, వైద్యం, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, సంక్షేమ, ఇంజనీరింగ్, తదితర శాఖలు చేపట్టే పనులపై ముందస్తు ప్రణాళికలు రూపొందించి నివేదికలను సమర్పించాలని సూచించారు. ప్రతి శాఖ అధికారులు నిబద్దతో పనిచేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే



కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే పరిశ్రమల శాఖ పై సమీక్షిస్తూ, నిరుద్యోగ యువతకు ఉపాధికల్పన కొరకు సబ్సిడీ రుణాలను అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం 3 యూనిట్లను 7.81 లక్షల సబ్సిడీతో మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు ఖుష్బూగుప్త, శ్యామలాదేవి, ఆర్డీఓ స్రవంతి, మైనారిటి సంక్షేమ అధికారి రాథోడ్ రమేష్, డిఆర్డిఓ కిషన్, డిపిఓ శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ శైలజ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి

## జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



**ఆసిఫాబాద్ ప్రతినిధి 8 జనవరి సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు తో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల ఏఎన్ఎం లు ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో పొరుగు సేవల పద్ధతిన తమను విధులలోకి తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ పట్టణంలోని కీసర్ నగర్ కు చెందిన రజియా బేగం తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ పట్టణానికి చెందిన కొత్తంగి స్వరూప తన ఎడమచేతి 4 వేళ్ళు ముడుచుకుని ఉంటాయని, సదరం సర్టిఫికెట్ లో 0 శాతంగా వచ్చిందని, మరొకసారి అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ పట్టణంలోని పెట్రోల్ పంపు ఏరియా కు చెందిన భేటీ విజయ్ కుమార్ తాను చెవుడు, మూగ దివ్యాంగుడు అని, డిగ్రీ పూర్తి చేశానని తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వాంకిడి మండలం ఖిరిడి గ్రామానికి చెందిన జాడి సునీత తాను రోజు కూలి పని చేసుకుని జీవిస్తున్నానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. పెంచికల్ పేట మండలం కమ్మర్గాం గ్రామానికి చెందిన చెన్నూరి చిన్నక్క తనకు వినికిడి లోపం ఉన్నందున గతంలో సదరం క్యాంపుకు హాజరై పరీక్షలు చేసుకోవడం జరిగిందని, కానీ తనకు ఎలాంటి సర్టిఫికెట్ అందలేదని, ఇప్పుడు సదరం శిబిరం కొరకు దరఖాస్తు చేసుకునేందుకు మీ సేవకు వెళ్ళగా అనర్హులుగా చూపిస్తుందని, దీనిని మార్చి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండలం జంగావు కిషన్ నాయక్ తండ గ్రామానికి చెందిన రాథోడ్ శంకర్ తన భార్య దూరిబాయి పేరిట గ్రామ శివారులో ఉన్న భూమిని ఆమె మరణించిన తర్వాత తనకు తెలియకుండా తన కుమారులు పట్టా మార్చుకున్నారని, ఈ విషయమై విచారించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వాంకిడి మండలం గోయగాం గ్రామానికి చెందిన దుర్వాసగుప్త బసు తమ గ్రామంలో అంగన్ వాడి ఆయా పోస్టు ఖాళీగా ఉందని, తనకు అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. వాంకిడి మండలం నవగూడ గ్రామానికి చెందిన వడయి శంకర్ తనకు చెవుడు ఉందని, గతంలో సదరం శిబిరం కొరకు దరఖాస్తు చేసే సమయంలో లోకో మోటార్ గా దరఖాస్తు చేయడం జరిగిందని, దీనిని చెవుడు గా మార్పు చేసి తనకు అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్యక్రమంలో అందిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఝురి(బి) గ్రామానికి చేరుకున్న అయోధ్య రామయ్య అక్షింతలు

**తానూర్,జనవరి 08,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండలంలోని ఝురి(బి) గ్రామంలో హనుమాన్ ఆలయం నుండి మహదేవ్ ఆలయం వరకు అయోధ్య అక్షింతలతో గ్రామంలోని మహిళలు, యువకులు శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. అనంతరం అయోధ్య పూజిత అక్షింతలను గ్రామంలోని ప్రతి ఇంటికి చేరే విధంగా వితరణ చేశారు. ఈ సందర్భంగా రామభక్తులు మాట్లాడుతూ అయోధ్య పూజిత అక్షింతలు ఎంతో పవిత్రమైనవి అని వాటిని జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. అంతేకాకుండా జనవరి 22న అయోధ్యలో శ్రీ బాల రాముల విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన జరుగుతుందని వెల్లడించారు. భారతీయులకు ఎంతో పవిత్రమైన రోజు అని పేర్కొన్నారు. అయోధ్య రాముని కరపత్రాలను ప్రతి ఇంటికి పంచిపెట్టడం జరిగింది. జనవరి 22న గ్రామంలో ఉన్న ప్రతి ఇల్లు దీపావళి లాగా దీపాలతో కలకలలాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని సభ్యులు తవల్వాడ్ అవదుత్,గుర్ల యోగేష్, గొడుగు నాగేష్,బొడ్డెల్ల యోగేష్,గజ్జు పటేల్,నరోటే విశ్వనాథ్ పటేల్, గుర్ల గంగాధర్,ఉండేపోల్ల నరేష్, గైక్వాడ్ సతీష్,గైక్వాడ్ సాయినాథ్,గుర్ల సాయినాథ్, దినేష్,ఈశ్వర్ పటేల్,బాలోల్ల నవీన్,బొమ్మాల సాయినాథ్,అక్కెమొల్ల సాయినాథ్,గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# 317 జీవో ను పునసమీక్షించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

**భైంసా,జనవరి 08,సూర్య మేజర్ న్యూస్**

గత ప్రభుత్వం నూతనంగా ఏర్పడిన జిల్లాలకు ఉపాధ్యాయుల కేటాయింపు చేయటంలో భాగంగా స్థానికత అంశం లేకుండా, కేవలం సీనియారిటీ ఆధారంగా సర్దుబాటు చేసే ప్రక్రియ కోసం తీసుకువచ్చిన 317 జీవో ను పునః సమీక్షించే విధంగా ప్రభుత్వాన్ని కోరాలని తపస్ నిర్మల్ జిల్లా శాఖ ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ జీవో కారణంగా వేలాది మంది ఉద్యోగ,ఉపాధ్యాయులు స్థానికతను కోల్పోయి తమ కుటుంబాలకు,సొంత జిల్లాలకు శాశ్వతంగా దూరమై అనేక వ్యయ ప్రయాసలకు గురి అవుతున్నారని అన్నారు. అహేతుకంగ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల అనేక రకాలైన న్యాయపరమైన, సాంకేతికపరమైన చిక్కులు విద్యారంగంలో ఏర్పడ్డాయని,వీటన్నిటినీ పరిష్కరించాలి అంటే గత ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జీవోను పునః సమీక్షించి బాధితులందరికీ న్యాయం చేసే విధంగా ప్రాతినిధ్యం వహించవలసిందిగా విన్నవించారు. ఇందులో తపస్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నవీన్ కుమార్,సుదర్శన్,నాయకులు జి.రాజేశ్వర్,ధీరజ్ కులకర్ణి,రవీందర్,ఆర్. రాజేశ్వర్,బాపూజీ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




# భైంసాలో సందడి చేసిన ప్రముఖ సినీ నటుడు

**భైంసా,జనవరి 08,సూర్య మేజర్ న్యూస్**



భైంసా పట్టణంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో సోమవారం ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు, కళాశాల విద్యార్థులకు నిర్వహించిన మోటివేషన్ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు కేవీ.ప్రదీప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోకుండా సమయపాలన పాటిస్తూ ఖచ్చితమైన లక్ష్యంతో చదివినట్లయితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాల,కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

**ముధోల్, జనవరి8 ,సూర్య మేజర్ న్యూస్**



భైంసా -బాసర జాతీయ రహదారిపై సోమవారం ద్విచక్ర వాహనం అదుపు తప్పి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే ముధోల్ నుండి భైంసాకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఎదురుగా వస్తున్న బైకును తప్పించబోయి జరిగిన రోడ్డు ప్రమాదంలో లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన విజయ్ తలకు తీవ్ర గాయమైంది. అదేవిధంగా భైంసా మండలం ఎగ్రం గ్రామానికి చెందిన లక్ష్మణ్ కు చేయి విరిగింది. దీంతో స్థానికులు 108 అంబులెన్స్ సమాచారం అందజేయడంతో అంబులెన్స్ లో భైంసా ఆసుపత్రికి తరలించారు.

## నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించిన విద్యాపీఠం క్షేత్ర ప్రశిక్షణ ప్రముఖ్ రావుల సూర్యనారాయణ

**ముధోల్, జనవరి8,సూర్య మేజర్ న్యూస్**



ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణ పనులను శ్రీ సరస్వతీ విద్యాపీఠం క్షేత్ర ప్రశిక్షణ ప్రముఖ్ రావుల సూర్యనారాయణ సోమవారం పరిశీలించారు. అనంతరం పాఠశాల సమితి, ప్రబంధ కారిణి సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి మార్గదర్శనం చేశారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులతో చర్చించి నిధుల సేకరణకు ప్రణాళికలను రూపొందించారు. ముధోల్ పట్టణములోని హితైషులను కలిసి నిధుల సేకరణలో పాల్గొన్నారు. వీరితో పాటు విభాగ్ సహ కార్యదర్శి సరుకొండ దామోదర్, జిల్లా కోశాధికారి ధర్మపురి సుదర్శన్, పాఠశాల కార్యదర్శి కంది మానాజీ, ప్రధానోపాధ్యాయులు సారథి రాజు పాల్గొన్నారు.

# శిశుమందిర్ లో పోషకుల సమావేశం

**ముథోల్, జనవరి8,సూర్య మేజర్ న్యూస్**



ముథోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో నర్సరీ నుండి 1వ తరగతి వరకు గల విద్యార్థుల పోషకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో 80 మంది పోషకులు పాల్గొన్నారు. విభాగ్ సహ కార్యదర్శి సరుకొండ దామోదర్ పాల్గొని మార్గదర్శనం చేశారు. విద్యార్థుల కృత్యాలు, సాంస్కృతిక నృత్యాలు పోషకులను ఆకట్టుకున్నాయి. పోషకులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రబంధ కారిణి సభ్యులు, ప్రధానాచార్యులు, ఆచార్యులు పాల్గొన్నారు.

# ముద్గల్‌లో రాములోరి అక్షింతలు వితరణ



**ముథోల్, జనవరి8,సూర్య మేజర్ న్యూస్**

ముథోల్ మండలంలోని ముద్గల్ గ్రామానికి అయోధ్య రామాలయ అక్షింతలు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు అక్షింతల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అయోధ్య రామాలయంలో విగ్రహ ప్రతిష్టాపన నేపథ్యంలో గ్రామ గ్రామానికి రామాలోరి అక్షింతలు పంపిణీ చేస్తున్నారు. గ్రామానికి వచ్చిన అక్షింతలు మహిళలు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికి శోభయాత్ర నిర్వహించారు. స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్షింతలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రామచందర్ తదితరులు ఉన్నారు.

# భైంసాలో ఘనంగా సిపిఐ వార్షికోత్సవ వేడుకలు

**భైంసా,జనవరి 08,సూర్య మేజర్ న్యూస్**




భైంసా పట్టణంలోని ఆర్టీసి బస్ స్టాండ్ వద్ద సిపిఐ 99వ వార్షికోత్సవ జండాను సిపిఐ నిర్మల్ జిల్లా కార్యదర్శి యస్.విలాస్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ యస్.విలాస్ మాట్లాడుతూ సిపిఐ భారతదేశంలో 1925లో లక్నోలో ఏర్పడిందని, దేశ స్వాతంత్రం,సమసమాజ స్థాపన ఉద్యేషాలతో ఏర్పడిందని అన్నారు.అంతేకాకుండా సెక్యులర్ వ్యవస్థ ను కాపాడటంలో అనేక త్యాగాలు చేశారని,కార్మిక వర్గానికి 42 చట్టాలు తెచ్చి వారి ఉద్యోగ భద్రతకై 8 గంటల పని దినం సాధించిందని అన్నారు.దేశంలో ధనస్వామ్యంతో,మత రాజకీయాలతో ఎన్నికల వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు.సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్. పెండారి ముత్యం మాట్లాడుతూ ముథోల్ నియోజకవర్గంలో సిపిఐ ని బలోపేతం చేయాలని, సిపిఐ సభ్యత్వం స్వీకరించాలని అన్నారు.గ్రామ పంచయతి,పురపాలక ఎన్నికలలో సిపిఐ కాంగ్రెస్ తో కలసి పోటీ చేస్తుందని అన్నారు.సిపిఐ 99 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కామ్రేడ్ బుక్య రమేష్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు,కామ్రేడ్ దుర్గే అనంతరావ్,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ హాజీ,టి.గణపతి, భీంరావ్, రాంచందర్,సాయి,అక్తర్ తదితర పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్ష శిబిరాన్నిప్రారంభించిన సిఐ బన్సీలాల్

**బెల్లంపల్లి జనవరి 8 సూర్య అమెజాన్ న్యూస్**



బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల బస్తీ 1వ వార్డ్ లో కిరణ్ ఐ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ బన్సీలాల్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు సిఐని శాలువాతో ఘనంగా సన్మానించారు. కన్నాల బస్తీ కాకుండా పట్టణం నలుమూలల నుంచి వైద్య శిబిరానికి ప్రజలు తరలివచ్చారు. ఈ సంద్బంగా ఐ కేర్ ఆసుపత్రి వైద్యులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు కళ్ళజోడులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన ఆసుపత్రి యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. పట్టణ ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఆస్పత్రి యాజమాన్యం మరిన్ని ఉచిత వైద్య కంటి శిబిరాలను ఏర్పాటు చేయాలని దానికి సంబంధించి పోలీసు వారి నుంచి పూర్తి సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. కళ్ళు ఆరోగ్యంగా ఉండాలంటే తాజా ఆకు కూరలు, విటమిన్ ఎ, పాలు ఆహారంలో ఎక్కువగా తీసుకోలని అన్నారు. మొబైల్స్ ల్యాప్ టాప్స్, కంప్యూటర్లు అధికంగా వినియోగించ వద్దన్నారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వైద్య సిబ్బంది ప్రజలకు వివరించారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసిన

# ముధోల్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్

**భైంసా,జనవరి 08,సూర్య మేజర్ న్యూస్**



ముథోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ ఆదివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,సీతక్కలను కలవడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ మాట్లాడుతూ ముథోల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ముఖ్యమంత్రి,మంత్రులను కోరానని తెలిపారు.

# శబరిమలకు తరలిన కుంటాల అయ్యప్ప స్వాములు



**కుంటాల,జనవరి 08,సూర్య మేజర్ న్యూస్**

కుంటాల మండలంలోని లింబా(బి),కుంటాల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వాములు హనుమాన్ ఆలయం,ఉమామహేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అయ్యప్ప స్వాములకు గురుస్వామి జక్కని గజేందర్ ఇరుముడిని కట్టిన పిదప మహిళలు మంగళహారతులతో అయ్యప్ప స్వాములను శబరిమలకు సాగనంపారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు కదార్ల హరిప్రసాద్,సిర్పూర్ రాజేశ్వర్, ఉదయ్ కుమార్,పెద్దకాపు మల్లేష్ తదితరులు ఉన్నారు.

# గెలిచినా.. ఓడినా మీరే ఎమ్మెల్యేలు

- **మీ ద్వారానే డెవలప్ మెంట్.. సంక్షేమ కార్యక్రమాలు**
- **జిల్లా ఇన్ ఛార్జి మంత్రి ద్వారా పనులు**
- **ఆదిలాబాద్ పై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి**
- **జనవరి 26 తర్వాత జిల్లాకు**
- **ఈ జిల్లా నుండే పర్యటనలకు శ్రీకారం**
- **ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పై సీఎం సమీక్ష : మంత్రి సీతక్క**
- **ఆదిలాబాద్ కు సిమెంట్ ఫ్యాక్టరీ, యూనివర్శిటీ ఇవ్వండి**
- **సీఎంను కోరిన కంది శ్రీనివాసరెడ్డి**
- **చనాకా కోర్టా పూర్తిచేసి.. నీరందించండి - కంది శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి**

**ఆదిలాబాద్ 08 జనవరి సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లాను ప్రగతిపథంలో ముందుకు తీసుకువెళతామని, జనవరి 26 తర్వాత ఆదిలాబాద్ జిల్లా నుండే జిల్లాల పర్యటనకు శ్రీకారం చుడతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు, ఇన్ ఛార్జిలతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించి నేతలకు దశదిశ నిర్దేశించారు. గెలిచినా, ఓడినా తమకు అందరూ సమానమేనని, గెలిచిన వారితో సమానంగా ఓడిన వారికి కూడా ప్రాధాన్యమిస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లా డెవలప్ మెంట్ కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్ ఛార్జిల నుండి అభిప్రాయాలు సేకరించారు.



ఆదిలాబాద్ ప్రగతిపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి పెట్టారని మంత్రి సీతక్క తెలిపారు. ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్ ఛార్జిలతో సమావేశం నిర్వహించారని, ప్రతి నియోజకవర్గానికి పదికోట్ల స్పెషల్ డెవలప్ మెంట్ ఇవ్వబోతున్నారన్నారు. ఈనెల 26 తర్వాత ముఖ్యమంత్రి ఆదిలాబాద్ జిల్లా నుండే జిల్లాల పర్యటన ప్రారంభిస్తారని, ఇంద్రవెల్లి వస్తారన్నారు.

### సీఎం దృష్టికి నియోజకవర్గ సమస్యలు : కంది శ్రీనివాసరెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి నియోజకవర్గ సమస్యలు తీసుకెళ్ళినట్లు కంది శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ లో ఉన్న అపార నిక్షేపాలను దృష్టిలో పెట్టుకుని సిమెంట్ ఫ్యాక్టరీని ప్రభుత్వ లేదా ప్రైవేట్ రంగంలో ఏర్పాటుచేయాలని, చనాకా కొరటా ప్రాజెక్టు పూర్తి చేసి నియోజకవర్గంలోని భూములకు సాగునీరందించాలని, ఆదిలాబాద్ కు యూనివర్శిటీ మంజూరుచేయాలని కంది శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా సీఎంను కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ లో అసలైన ప్రజాపాలన సాగుతోందన్నారు.

## గనిలో గాయాల పాలై చికిత్స పొందుతూ మృతి చెందిన మైనిగ్ సర్దార్

### వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటున్న కార్మిక సంఘాలు

**మందమర్రి టౌన్, జనవరి 8, సూర్య మేజర్ న్యూస్.**



మందమర్రి ఏరియా కాసిపేట 2 గనిలో మైనింగ్ సర్దార్ గా విధులు నిర్వహిస్తున్న మచ్చ రమేష్ గనిలో గాయాల పాలై సోమవారం గోదావరిఖని ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృత్యువాత పడ్డారు. రొంపిగుంట గ్రామానికి చెందిన 32 సంవత్సరాలు వయస్సు గల రమేష్ కు బార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇటీవల విధి నిర్వహణలో ఎడమకాలు మడమ వద్ద విరగగా అతన్ని చికిత్స నిమిత్తం రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు పరీక్షల చేసిన అనంతరం ఉన్నత వైద్య పరీక్షల నిమిత్తం గోదావరిఖని ఏరియా ఆసుపత్రి తరలించారు. అక్కడ 16 రోజులుగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈ నేపథ్యంలో అక్కడి వైద్యుల నిర్లక్షం వల్లనే అతను మృతి చెందాడని, కాలు విరిగి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందటం పట్ల పలు అనుమానాలను వ్యక్తం చేస్తూ ఈ ఘటనపై నాయకులు, పలు కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అతన్ని గని ప్రమాదంగా గుర్తించి, కోటి రూపాయల నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, నిర్లక్ష్యపు వైద్యులపై కఠిన చర్యలు చేపట్టాలని పలు కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

## గద్దర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

### జాతీయ కళాకారుడు అంతడుపుల నాగరాజు

**మందమర్రి టౌన్, జనవరి 8, సూర్య మేజర్ న్యూస్.**



గద్దర్ జయంతిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి భట్టికి వినతి పత్రం అందజేసిన తెలంగాణ ధూమ్ దాం వ్యవస్థాపకులు జాతీయ కళాకారుడు అంతడుపుల నాగరాజు. ప్రజా యుద్ధ నౌక ప్రజాకవి గాయకులు గద్దర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని కొరుతూ సోమవారం మందమర్రి నివాసి తెలంగాణ ధూమ్ ధాం వ్యవస్థాపకులు జాతీయ కళాకారుడు అంతడుపుల నాగరాజు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టీ విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ బాధిత పీడిత వర్గాల ప్రజల ఆశాజ్యోతి ప్రజా యుద్ధ నౌక, గాయకుడు, ప్రజా కవి గద్దర్ తెలంగాణ విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడిని, దేశంలో, రాష్ట్రంలో సెక్యులర్ పార్టీ కావాలని తన చివరి శ్వాస వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావాలని గద్దర్ పరితపించాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తన చివరి నినాదంగా ప్రజలకు పిలుపు నిచ్చారని అన్నారు. జనవరి 31 న గద్దర్ 77 వ జయంతి ఉన్నందున కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరగా రాష్ట్రఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని నాగరాజు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో పాల్గొన్న మంచిర్యాల జిల్లా విద్యార్థి సంఘాల నాయకులు

**మంచిర్యాల రూరల్ , జనవరి 8 , సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ లో జరుగుతున్న తెలంగాణ ఉద్యమ కారుల సమావేశంలో మంచిర్యాల జిల్లాకి చెందిన ఓయూ జేఏసీ ఆర్ట్స్ కాలేజీ అధ్యక్షుడు చంద్రగిరి నరేష్, జాతీయ విద్యార్థి సమేక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ, తెలంగాణ పద్మశాలి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హర్ష సాయి, ఓయు జెఏసి నాయకులు ఆంజనేయులు, కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉద్యమకారులందరు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇస్తానన్న 250 గజాల స్థలం మరియు, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల కళాశాలలో ఉద్యమకారుల పిల్లలకు రాయితీ తో కూడిన ఫీస్ మరియు ఉద్యమ కారుల కుటుంబ సభ్యులకు ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచితం గా వైద్యం, అదే విదంగా ఉద్యమ సమయం లో విద్యకు దూరం అయిన ఉద్యమ కారులకు ప్రత్యేకంగా కాంట్రాక్టు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తీర్మానాలు చేశారని తెలిపారు.

## అయోధ్య రాముడి అక్షింతలకు విశిష్ట పూజలు

**మందమర్రి టౌన్, జనవరి 7, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలోని రామన్ కాలనీ శ్రీ శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి హనుమాన్ ఆలయంలో అయోధ్య రామాలయం నుండి వచ్చిన పవిత్ర కలశ అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం బాలరాముడి అక్షింతలను ఊరేగింపుగా శివాని పాఠశాల నుండి పట్టణంలోని పలు వీధుల గుండా మహిళలు మంగళహారతులతో శోభాయాత్రగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 22న అయోధ్యలో రామాలయం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఈ అక్షింతలను రాష్ట్రంలోని అన్ని పట్టణాలకు గ్రామాల్లోని ఇళ్లకు చేరే విధంగా అయోధ్య తీర్థ ట్రస్ట్ వారు తీసుకురావడం జరిగిందని, ఈ అత్యంత పూజిత అక్షింతలను ఇంటిలోని శుభకార్యాలకు వాడుకోవచ్చని, పవిత్రమైన అక్షింతలు ఇంట్లో ఉండడం వల్ల అందరికీ మంచి జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సెక్రటరీ వెల్ది ప్రభాకర్, కోశాధికారి అయిందాల రవీందర్, కొంగల తిరుపతిరెడ్డి, పంజాల ఈశ్వర్, కొంగల శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరి మల్లయ్య, యాదగిరి, కుమ్మరి మల్లయ్య, డాక్టర్ సదానందం, శివ, సామల సత్యం, మండ భాస్కర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు శ్రీ అయోధ్య రామయ్య అక్షింతలు పంపిణీ

**రామకృష్ణాపూర్, జనవరి 08, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణ బూర్ పట్టణంలో గల 19, 20వ వార్డులలో శ్రీ అయోధ్య రామయ్య అక్షింతలు గడపగడపకు ఇవ్వడం జరిగింది, అంతకు ముందు శ్రీనివాస్ నగర్ లోని కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ దుస్తులతో మంగళ హారతులతో డీజే సప్పులతో రామకృష్ణాపురంలోని కోదండ రామాలయం గుడికి వెళ్లడం జరిగింది, అక్కడ శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు జిల్లా సభ్యులు వేముల హరిప్రసాద్ రామాలయ టెంపుల్ పురోహితులు అంబ ప్రసాద్ శ్రీ అయోధ్య రాముని యొక్క అక్షతలు ఇవ్వడం జరిగింది, అక్కడి నుండి ఆ అక్షంతలను డీజే సప్పులతో వందమంది మహిళలతో ఘనంగా గణేష్ టెంపుల్ నుండి రాజీవ్ చౌక్ బిజోన్ మీదుగా శ్రీనివాస్ నగర్ కు చేరుకొని గడపగడపకు శ్రీరామ జయరామ అనే జపంతో అక్షంతలు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో వేముల సరస్వతి అశోక్, ముద్దసాని భాగ్యలక్ష్మి శ్రీనివాస్, వేముల రాజేశం రాజా మల్లమ్మ, మామిడాల సులోచన రాజయ్య, హనుమండ్ల సత్యం, రమణయ్య దంపతులతో పాటు పచ్చిక లక్ష్మారెడ్డి. బద్రి సతీష్. గాజుల చంద్ర కిరణ్, .వేముల సురేందర్. క్యాతం రాజేశం. గజ్జిశామ్. పందిలా శారద. కలవైన సరిత, దాసరి లతా. రాజేశ్వరి. గాజంగి రమాదేవి. పెండ్యాల రాజమ్మ .సునీత. జయ. నాగేంద్ర .గౌతమి .ఎన్ రాజలక్ష్మి. ఎన్ సరిత .కనకలక్ష్మి .శోభ. గోవిందుల అనుష.తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు టీ ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**కౌటాల జనవరి 8 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రం లోని జెడ్పీయేస్ఎస్ పాఠశాలలో పి ఆర్ టి యు నూతన సంవత్సర క్యాలెండర్ను మండల విద్యాధకారి సోమయ్య సోమవారం ఆవిష్కరించారు ఈసందర్భంగా పి ఆర్ టి యు మండల అధ్యక్ష కార్యదర్శులు, ఎం ఎల్.రాజు,గణపతి మాట్లాడుతూ పి ఆర్ టి యు టి ఎస్ సంగం ఉపాధ్యాయుల సమస్యలు తీర్చడంలో ఎప్పుడు ముందుంటు అహర్నిశలు పనిచేస్తుందని త్వరలో జీఓ 317 ప్రకారం ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులను తమ సొంత జిల్లాలకు పంపే విధంగా కార్యాచరణ జరుగుతోందని చెప్పారు . ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్త రమేష్,రాంచందర్, బి వి ఆర్ ప్రసాద్,మహిళ ఉపాధ్యక్షురాలు శలజ, కవిత,రమాదేవి,ఆనంద రావ్,సత్యనారాయణ,నారాయణ,భగవాన్,జ్ఞానేశ్వర్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్న బిల్లులు,జీతాలు విడుదల చేయాలి..సిఐటియు

**నిర్మల్ ,జనవరి 8,సూర్య మేజర్ న్యూస్**

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శిలి మాట్లాడుతూ బొమ్మెన.సురేష్ నిర్మల్ జిల్లా వ్యాప్తంగా గత జూన్ నెల నుంచి ఇప్పటివరకు మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు గాని జీతాలు గాని ఇప్పటిదాకా విడుదల కాలేదు, కిరాణా షాపులలో కార్మికులు అప్పులు చేసి విద్యార్థులకు వంట చేసి పెడుతున్నారు కార్మికులకు ఆర్థిక ఇబ్బందుగురవుతున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆయన కార్మికులకు పెండింగ్ ఉన్న బిల్లులు, జీతాలు విడుదల చేసి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి. కోడిగుడ్ల ధర మార్కెట్ లో ధర 7 రూపాయలు పెరిగింది, కార్మికులకు ప్రభుత్వం ఇచ్చేది 5 రూపాయలు మాత్రమే, కోడిగుడ్డు పెట్టాలంటే కార్మికులకు పెట్టాలంటే కార్మికులకు ఇబ్బంది అవుతుంది. ప్రభుత్వ పాఠశాల సరఫరా అయ్యే బియ్యంలో ఎక్కువగా పురుగులు వస్తున్నాయి. వెంటనే బియ్యాన్ని మార్చాలి..సిఐటియు నిర్మల్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తుంది, ఈ కార్యక్రమంలో .సిఐటియు జిల్లాకు సభ్యులు కెమెంట్ వెస్లీ, మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా అధ్యక్షులు భారతిబాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాధా జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మి లత లింగవ, పోసావా, ధీర భాయ్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

## బిఎమ్ఎస్ నుండి ఐఎన్టీయూసీ లోకి

**మందమర్రి టౌన్, జనవరి 7, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియా బీఎమ్ఎస్ సెక్రటరీ జివై ప్రదీప్, ఏరియా ఉపాధ్యక్షులు దేవి భూమయ్య ఆద్వర్యంలో ఐఎన్టీయూసీ కండువా కప్పుకున్నారు. కార్మికుల హక్కులు ఐఎన్టీయూసీతో మాత్రమే సాధ్యం అవుతాయనే నమ్మకంతో, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ కార్మికుల సమస్యలపై చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై ఇందులో చేరామని ప్రదీప్ తెలిపారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ లో చేరిన వారికి జనక్ ప్రసాద్ కండువా కప్పి సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, మందమర్రి ఐఎన్టీయూసీ ఏరియా సెక్రటరీ దొరిశెట్టి చంద్రశేఖర్, నాయకులు తొంగల కుమార్, బాబు, అచ్చ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లను ఆక్రమించుకుని వ్యాపారం చేస్తే కఠిన చర్యలు

**నిర్మల్ ,జనవరి 8, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలో రోడ్డును ఆక్రమించుకొని వ్యాపారం చేస్తున్న వ్యాపారుల వస్తువులను సోమవారం ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై దేవేందర్ రాజశేఖర్ మాట్లాడుతూ.. డీఎస్పీ, సీఐ ఆదేశాల మేరకు రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్న వ్యాపారులపై టౌన్ న్యూసెన్స్ యాక్టు కింద వారి సామాన్లను పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లినట్లు తెలిపారు.